www.xtrapapers.com



Diploma Programme
Programme du diplôme
Programa del Diploma

# Telugu A: literature – Standard level – Paper 1
# Telugu A : littérature – Niveau moyen – Épreuve 1
# Telugu A: literatura – Nivel medio – Prueba 1

Friday 8 May 2015 (afternoon)
Vendredi 8 mai 2015 (après-midi)
Viernes 8 de mayo de 2015 (tarde)

1 hour 30 minutes / 1 heure 30 minutes / 1 hora 30 minutos

---

## Instructions to candidates

- Do not open this examination paper until instructed to do so.
- Write a guided literary analysis on one passage only. In your answer you must address both of the guiding questions provided.
- The maximum mark for this examination paper is **[20 marks]**.

## Instructions destinées aux candidats

- N’ouvrez pas cette épreuve avant d’y être autorisé(e).
- Rédigez une analyse littéraire dirigée d’un seul des passages. Les deux questions d’orientation fournies doivent être traitées dans votre réponse.
- Le nombre maximum de points pour cette épreuve d’examen est de **[20 points]**.

## Instrucciones para los alumnos

- No abra esta prueba hasta que se lo autoricen.
- Escriba un análisis literario guiado sobre un solo pasaje. Debe abordar las dos preguntas de orientación en su respuesta.
- La puntuación máxima para esta prueba de examen es **[20 puntos]**.

2215 – 0659

4 pages/páginas

© International Baccalaureate Organization 2015

www.xtrapapers.com



**ఒక** భాగానికి మాత్రమే విశ్లేషణ రాయండి. మీ విశ్లేషణలో ఇక్కడ ఇచ్చిన రెండు ప్రశ్నలకు కూడా సమాధానాలు ఇవ్వాలి.

**1.**

**అమృతం కురిసిన రాత్రి**

అమృతం కురిసిన రాత్రి
అందరూ నిద్రపోతున్నారు
నేను మాత్రం
తలుపు తెరచి ఇల్లు విడిచి
ఎక్కడికో దూరంగా
కొండదాటి కోనదాటి
వెన్నెల మైదానంలోకి
వెళ్లి నిలుచున్నాను.

ఆకాశం మీద అప్సరసలు
ఒయ్యారంగా పరుగులెత్తుతున్నారు
వారి పాదాల తారామంజీరాలు
ఘల్లు ఘల్లని మ్రోగుతున్నాయి
వారి ధమ్మిల్లాల పారిజాతాలు
గుత్తులు గుత్తులై వేలాడుతున్నాయి
వారు పృథు వక్షోజ నితం భారలై
యౌవన ధనుస్సుల్లా వంగిపోతున్నారు.

నన్ను చూసిచూసి కిలకిల నవ్వి ఇలా అన్నారు
చూడు వీడు
అందమైన వాడు
ఆనందం మనిషైనవాడు
కలల పట్టు కుచ్చు లూగుతూన్న కిరీటం ధరించాడు
కళ్ళ చివర కాంతి సంగీత గీతాన్ని రచిస్తున్నాడు
ఎర్రని పెదవులమీద తెల్లని నవ్వుల వీణల్ని మీటుతున్నాడు
ఎవరికీ దొరకని రహస్యాల్ని వశపరచుకున్నాడు
జీవితాన్ని ప్రేమించినవాడు జీవించడం తెలిసినవాడు
నవనవాలైన ఊహావర్ణార్ణ వాల మీద ఉదయించిన సూర్యుడు
ఇతడే సుమీ మన ప్రియుడు ,నరుడు ,మనకి వరుడు

జలజలమని కురిసింది వాన
జాల్వారింది అమృతంపు సోన
దోసిళ్ళతో తాగి తిరిగి వచ్చాను
దుఃఖాన్నీ చావునీ వెళ్ళిపొమ్మన్నాను
కాంక్షా మధుర కాశ్మీరాంబరం కప్పుకున్నాను
జీవితాన్ని హసన్మందార మాలగా భరించాను
జైత్రయాత్ర పథంలో తొలి అడుగు పెట్టాను.

www.xtrapapers.com



అమృతం కురిసిన రాత్రి
అందరూ నిద్రపోతున్నారు
అలసి నిత్యజీవితంలో సొలసి సుషుప్తి చెందారు
అలవాటునీ అస్వతంత్రతనీ కావలించుకున్నారు
అధైర్యంలో తమలో తాము ముడుచుకుపోయి పడుకున్నారు
అనంత చైతన్యోత్సవాహ్వానాన్ని వినిపించుకోలేక పోయారు

అందుకే పాపం
ఈనాటికీ ఎవరికీ తెలియదు

నేను అమరుడనని!

బాలగంగాధర్ తిలక్ (1963)

(అ) ఈ కవితలో కవి ఉపయోగించిన పునరుక్తినీ, దాని ప్రభావాన్ని గురించీ విశ్లేషించండి.

(ఆ) ఈ కవిత ప్రకారం కవి ఎలాంటి జీవితాన్ని ఉత్సవం చేస్తున్నాడో, ఆహ్వానిస్తున్నాడో వివరించండి.

www.xtrapapers.com



**2.**

అల్లంత దూరాన మబ్బుల్ని తాకుతున్న గాలిగోపురం. ఆ వెనక సూర్య కిరణాల పలకరింపుకు మెరుస్తున్న బంగారు పూత అమరేశ్వరాలయ శిఖరం. ఎత్తయిన ఆ శిఖరానికి చుట్టూతా ఎన్నో ఆలయాలు. ఎన్నెన్నో శిఖరాలు. తూర్పున వైకుంఠ పురం కొండ. దక్షిణాన పాడుపడ్డ బౌద్ధ స్థూపాలు. పడమట ఈనాడు దిబ్బగా మారిన అల్లప్పటి శాతవాహనుల రాజధాని ధాన్యకటకం. ఉత్తరాన ఆ స్థూపాల్ని, ఆ దిబ్బల్ని వాటి మధ్య వుండే ప్రజల్ని, ఆ వూర్ని వడ్డాణంలా చుట్టి గలగల పారుతున్న కృష్ణా నది, అద్గదీ అమరావతి!

ఒకనాడు గుర్రాలూ, రథాలూ తిరుగుతూండగా సైనిక విన్యాసాలు జరిగిన ఆ రాజవీధిలో ఇవ్వాళ కుక్కలూ, గాడిదలూ, మేత దండగని ఊరు మీద తోలేసిన సాంబయ్య గారి ముసలి ఎద్దూ నీరసంగా తిరుగుతున్నాయి. రత్నాల రాసులూ ముత్యాల మూటలూ బళ్లకెత్తుకు నడిపించిన ఆ వీధిలో ఇవ్వాళ పొట్టు బస్తాలు లాగుడు బండి మీద తొయ్యలేక తొయ్యలేక తోస్తున్నారు. అంత పెద్ద వీధి ఎవరు వూడ్చి శుభ్రం చేస్తారు? ఎవరిళ్ల ముందు వాళ్ళు వూడ్చుకొని కళ్ళాపు జల్లుకొని కసువంతా నడి బజార్లో పోస్తారు. ఆ కసువు కుప్పల మీద కుక్కలు ముడుచుకు పడుకుంటే, ఇంకో పక్క కోళ్ళు, కోడి పిల్లలు ముక్కులతో కెలుకుతుంటాయి. ఒకనాడు భేరీలు మోగించే ఉత్తర గాలిగోపురంలో పిచ్చి సూరిగాడు పీలికలు కాళ్ళ నిండా చుట్టుకొని కూర్చొని వున్నాడు. ఆ విశాల వట వృక్షాల కింద, ఒకనాడు శ్రవణ పర్వంగా వేదగానం వినిపిస్తే, ఇవ్వాళ "నా కొడకా! నా ముక్కకి అడ్డోచ్చావ్ గదరా!" అంటూ పేకాట జోరుగా సాగుతోంది.

బౌద్ధ విశ్వ విద్యాలయంలో కొన్ని వేల మంది దేశ విదేశీ విద్యార్థులకు జ్ఞానోపదేశం చేసిన చోట – దిబ్బలు పొట్టి దిబ్బలు కనిపిస్తున్నాయి. దిగులుగా వున్న ఆ దిబ్బల మీద పందులు తిరుగుతున్నాయి. వాటిని అదిలిస్తున్న వడ్డెరోళ్ళ పోరగాళ్ళు కన్పిస్తున్నారు.

కృష్ణకి నీళ్ళ కెళ్తున్న ఓ పడుచుపిల్ల ముత్యాల కాలిపట్టీ జారిపోతే "కంగారెందుకులే" అనుకొని ఆ పిల్ల కృష్ణలో నీళ్ళు ముంచుకొని ఆ బిందె ఇంట్లో పెట్టి తిరిగివస్తే ఆ ముత్యాల పట్టీ అక్కడే భద్రంగా వుండగా కాలికి తగిలించుకొని గునగున వెళ్ళిపోయిందట. ఇవ్వాళ కృష్ణకి నీళ్ళ కెళ్తున్న చాలా మంది ఆడ పిల్లలకు కాలి పట్టీలు లేవు. అయినా గునగున నడిచిపోతూనే వున్నారు. ముఖాలు నవ్వుతూనే వున్నాయి, గుండెల్లో ఎంత దిగులున్నా.

అప్పటికీ ఇప్పటికీ సాక్షి ఆ కృష్ణవేణి. గతాన్ని కడుపులో దాచుకొని ఏమీ తెలియనట్టు నిండుగా ప్రవహిస్తోంది.

ఇంకా తెల్లారలేదు. దొడ్లలో హోరు, వూళ్ళో హోరు. వున్నట్టుండి కృష్ణ పొంగింది. రాత్రికి రాత్రి వరదొచ్చింది. ప్రళయంగా పొంగింది. ఆ మసక వెల్తుర్లో కృష్ణ గర్జిస్తూ ఇంకా పొంగుతోంది. దొడ్లల్లో నడుమెత్తు నీళ్ళు వచ్చేశాయి. జనం గోల, హడావుడి, తోసుకోటాలూ, మట్టిగోడలు విరిగి పడిపోతున్నాయి. గుడి పక్క వీధిలో వున్న ఇళ్ళు ఎత్తు మీద వున్నా దొడ్లో సామానంతా రాత్రికి రాత్రే కృష్ణలో కలిసిపోయింది.

సత్యం శంకర మంచి, *అమరావతి కథలు* (2007)

(అ) ఈ కథలో రచయిత ఉపయోగించిన వర్ణన పద్ధతిని చర్చించండి.

(ఆ) కథనంలో ఈ రచయిత గత/వర్తమాన అంశాలను ఎలా వివరించారు? ఆ వివరణకు ఉపయోగించిన పద్ధతులు ఏమిటి?